సమావేశంలో మాట్లాడుతున్న డీకే అరుణ

నడిగడ్డను దోచుకోవాలని చూస్తున్నారు

- ఎంపీ డీకే అరుణ

గద్వాలటౌన్, జూలై 9 : దొంగలు దొంగలు ఒక్కటై నడిగడ్డ ప్రాంతాన్ని దోచుకోవాలని చూస్తున్నారని పాలమూరు ఎంపీ డీకే అరుణ ఆరోపించారు. జిల్లా కేంద్రంలోని ఎస్‌వీ ఈవెంట్ హాల్‌లో మంగళవారం విజయోత్సవ సభను నిర్వహించారు. సభకు ఆమె ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఎవరు ఎన్ని కుట్రలు పన్నినా నా గెలుపును ఆపలేక పోయారన్నారు. గద్వాల నియోజకవర్గ అభివృద్ధికి ఇరవైఏండ్లుగా కృషి చేశానని, కానీ ప్రస్తుతం నడిగడ్డలో నాయకుల తీరు చూస్తుంటే కేవలం కుర్చీల కోసమే రాజకీయాలకు వచ్చినట్లుందని విమర్శించారు. రాజకీయాలు ఏమాత్రం తెలియని వారు రాజకీయాల్లోకి వస్తే ఇట్లే ఉంటుందన్నారు. ఇప్పటికైనా నియోజకవర్గ అభివృద్ధి కోసం పనిచేయాలని సూచించారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు రామచంద్రారెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ రామాంజనేయులు, మాజీ ఎంపీ రాములు, భరత్‌ప్రసాద్, రామచంద్రారెడ్డి, విష్ణువర్ధన్‌రెడ్డి, బండల వెంకట్రాములు, కృష్ణవేణి, పద్మావతి, జయశ్రీ తదితరులు పాల్గొన్నారు.

జములమ్మ సన్నిధిలో ఎంపీ

గద్వాల రూరల్, జూలై 9 : నడిగడ్డ ఇలవేల్పు జములమ్మ ఆలయంలో అమ్మవారిని మహబూబ్‌నగర్ ఎంపీ డీకే అరుణ మంగళవారం దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో మాజీ ఎంపీ రాములు, బీజేపీ జిల్లా అధ్యక్షుడు రామచంద్రారెడ్డి పాల్గొన్నారు.

డయల్ 100 కాల్స్‌పై తక్షణమే స్పందించాలి

- ఎస్పీ రక్షితామూర్తి

మదనాపురం పోలీస్‌స్టేషన్‌లో రికార్డులను తనిఖీ చేస్తున్న ఎస్పీ రక్షితామూర్తి

మదనాపురం, జూలై 9: డయల్ 100 కాల్స్‌కు తక్షణమే స్పందించి సమస్యను పరిష్కరించాలని ఎస్పీ రక్షితా మూర్తి పేర్కొన్నారు. మంగళవారం ఆమె మదనాపురం పోలీస్‌స్టేషన్‌ను తనిఖీ చేసి స్టేషన్‌లో నమోదు చేసిన కేసుల వివరాలు, సిబ్బంది వివరాలను తెలుసుకున్నారు. ఈసందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ నేరాల నియంత్రణకు పటిష్ట చర్యలు తీసుకోవాలని, ఎప్పటికప్పుడు సైబర్ నేరాలపై ప్రజలకు అవగాహన కార్యక్రమాలను చేపట్టాలని సూచించారు. కార్యక్రమంలో ఎస్సై శేఖర్‌రెడ్డి, కానిస్టేబుళ్లు ఉన్నారు.

వాణిజ్య పంటల సాగుతో ఆర్థికాభివృద్ధి

మదనాపురం, జూలై 9 : వాణజ్య పంటల సాగుతోనే చిన్న, సన్న కారు రైతుల ఆర్థికాభివృద్ధి సాధ్యమని మదనాపురం కృషి విజ్ఞాన కేంద్రం అధికారి సురేశ్ వెల్లడించారు. జిల్లావ్యాప్తంగా పంటలను సాగు చేస్తున్న రైతుల వివరాలను కేవీకే ఆధ్వర్యంలో సేకరించినప్పుడు రేవల్లి మండలంలో ఎక్కువ సంఖ్యలో ఉన్నారన్నారు. దీంతో రైతులను ఎంపిక చేసి వారికి వాణిజ్య పంటలపై అవగాహనతోపాటు ప్రోత్సాహం అందించి ఆర్థికాభివృద్ధి సాధించేందుకు ఉచితంగా విత్తనాలను పంపిణీ చేసినట్లు తెలిపారు.

సాగుపై అవగాహన

మల్దకల్, జూలై 9 : మండల కేంద్రంలోని రైతు వేదికలో మంగళవారం రైతు నేస్తంలో భాగంగా ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వ విద్యాలయం ఆధ్వర్యంలో వరిపంటలో స్వల్పకాలిక రకాల సాగుపై రైతులకు వీసీ ద్వారా అవగాహన కల్పించారు. ఏవో రాజశేఖర్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో శాస్త్రవేతలు డాక్టర్ గోన్యనాయక్, డాక్టర్ మాధవి పలు విషయాలపై వివరించారు. కార్యక్రమంలో డీఏవో గోవిందనాయక్, ఏడీఏ సంగీత లక్ష్మి, గట్టు ఏవో హన్మంత్‌రెడ్డి, ధరూర్ ఏవో శ్రీలత, కేటీదొడ్డి ఏవో మహాలక్ష్మి, గద్వాల ఏవో ప్రతాప్‌కుమార్, గద్వాల్ డివిజన్ అధికారులు, ఏఈవోలు, వివిధ గ్రామాలకు చెందిన రైతులు పాల్గొన్నారు.

పకడ్బందీగా చేపట్టాలి

అమరచింత, జూలై 9 : మండలంలోని వివిధ గ్రామాల్లో వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో చేపడుతున్న పంటల నమోదు కార్యక్రమాన్ని పకడ్బందీగా చేపట్టాలని వ్యవసాయశాఖ ఏడీఏ దామోదర్ సూచించారు. మండలంలోని మిట్లనందిమల్ల, ఈర్లదిన్నె, చింతరెడ్డిపల్లి గ్రామాల్లోని పంట పొలాలు, పంటల నమోదు కార్యక్రమాన్ని ఏవో వినయ్‌కుమార్, ఏఈవో మల్లేష్‌తో కలిసి ఆయన మంగళవారం పరిశీలించారు.

రోడ్డు విస్తరణ పనులు చేపట్టేందుకు చర్యలు

అయిజ, జూలై 9 : పట్టణంలోని మాధవ్ థియేటర్ సమీపంలో డ్రైనేజీలో కలిసిన రోడ్డును విస్తరించేందుకు చర్యలు తీసుకుంటామని మున్సిపల్ చైర్మన్ దేవన్న పేర్కొన్నారు. పట్టణంలోని 9,17వ వార్డుల్లో మంగళవారం వైస్ చైర్మన్ నర్సింహులుతో కలిసి పర్యటించారు. థియేటర్ సమీపంలో ఇంతకాలంగా ప్రైవేట్ ప్లాట్‌లో పట్టణ ప్రజలు రాకపోకలు సాగించారని, ప్రస్తుతం ప్లాట్ యజమాని రాకపోకలు నిలిపివేయడంతో ప్రజలు పడుతున్న ఇబ్బందులు గ్రహించి డ్రైనేజీలోని మురుగును మట్టితో కప్పి మట్టి తరలించి చదును చేస్తామని కాలనీ వాసులకు చైర్మన్ హామీ ఇచ్చారు. కార్యక్రమంలో కౌన్సిలర్ శశికళ, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

కాల్వలో చెత్త తొలిగింపు

వనపర్తి, జూలై 9 : పట్టణంలోని 30వ వార్డులో కాల్వలో పేరుకపోయిన చెత్తను మంగళవారం మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ వాకిటి శ్రీధర్ దగ్గరుండి మున్సిపల్ కార్మికులతో తొలిగింపు కార్యక్రమాన్ని చేపట్టారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వానకాలం ప్రారంభమైనా ఇప్పటి వరకు మున్సిపల్ కార్మికులు ప్రమాద పరిస్థితులున్న వార్డుల్లోని కాల్వలోని చెత్తను తొలిగించకుండా నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. భారీ వర్షం పడితే కాల్వలు ఉప్పొంగి ఇండ్లలోకి వచ్చే పరిస్థితి ఉంటుందన్నారు. కాలనీ వాసులకు ఇబ్బందులు కలగవద్దని జేసీబీతో పనులు చేపట్టినట్లు తెలిపారు.

తల్లిదండ్రులు చెప్పినా పాలం పనులకు వెళ్లొద్దు

- సీడీపీవో కమలాదేవి

గట్టు, జూలై 9 : పాఠశాలల కొనసాగుతున్న సమయంలో తల్లిదండ్రులు చెప్పినా ఎట్టి పరిస్థితుల్లో పొలం పనులకు వెళ్లవద్దని సీడీపీవో కమలాదేవి విద్యార్థులకు స్పష్టంచేశారు. పెంచికలపాడులో విలేజ్ లెవెల్ చైల్డ్ ప్రొటెక్షన్ కమిటీ సమావేశాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సమాజంలో విద్య కున్న విలువ దేనికీ లేదని, అది గ్రహించి చదువే లక్ష్యంగా విద్యార్థులు ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.

కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్ సంధ్యారాణి, జిల్లా బాలల సంక్షరణ విభాగం ఓఆర్‌డబ్ల్యూ లక్ష్మీదేవి, పీఎస్ దస్తగిరి, హెచ్ఎం మధుసూదన్‌భట్ తదితరులు పాల్గొన్నారు.

వనపర్తి మార్కెట్ కమిటీ చైర్మన్‌కు సన్మానం

వనపర్తి టౌన్, జూలై 9 : వనపర్తి మార్కెట్ కమిటీ చైర్మన్‌గా కాంగ్రెస్ సీనియర్ నాయకుడు బండారు శ్రీనివాస్‌గౌడ్ ఎన్నికకావడంపై మంగళవారం కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు చీర్ల విజయ్‌చందర్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ శ్రేణులు ఆయనకు పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో ఘనంగా సన్మానించారు. సన్మానించిన వారిలో కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త సతీశ్‌కుమార్, వ్యాపారవేత్త రమేశ్, నరేందర్, జర్నలిస్ట్ శ్రీనివాసయాదవ్, చంద్రపాల్‌రెడ్డి, రాంరెడ్డి, గోనూరు రాజు, రవియాదవ్, వినోద్‌గౌడ్, ఖాజా బాబా, నరేందర్‌గౌడ్, మాజీ జెడ్పీటీసీ బస్తీరాం, ఆర్యవైశ్య సంఘం నేత వెంకటేశ్ పాల్గొన్నారు.

మాజీ ఎంపీపీకి సన్మానం

మల్దకల్, జూలై 9 : మాజీ ఎంపీపీ రాజారెడ్డిని మంగళవారం బిజ్వారం గ్రామంలో వై.రాజారెడ్డి యూత్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా యూత్ సభ్యులు మాట్లాడుతూ ఐదేండ్లలో విద్యా, వైద్య రంగంతోపాటు అన్ని విధాలుగా అభివృద్ధి చేశాడని ఆయన సేవలను కొనియాడారు. అనంతరం యూత్ సభ్యులు ప్రసాద్, చిన్నబాబు, నర్సింహ, రవి, వెంకటన్న, దాస్, విజయ్, విష్ణు శాలువా, పూలమాలతో సన్మానించి స్వీట్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఆశన్న, పాల్గొన్నారు.

క్లినిక్‌లపై దాడులను నిలిపివేయాలి

- రాష్ట్ర అధ్యక్షుడు వెంకన్న
- ఉమ్మడి జిల్లా ఆర్ఎంపీ, పీఎంపీల సర్వసభ్య సమావేశం

ఆర్ఎంపీ, పీఎంపీల సమస్యలపై మాట్లాడుతున్న రాష్ట్ర అధ్యక్షుడు వెంకన్న

వనపర్తి, జూలై 9 : మారుమూల ప్రాంతాల్లో పేదలకు వైద్యం అందిస్తున్న ఆర్ఎంపీ, పీఎంపీ క్లినిక్‌లపై టీఎస్ ఎన్ ఎంసీల దాడులను నిలిపివేయాలని రాష్ట్ర అధ్యక్షుడు వెంకన్న డిమాండ్ చేశారు. మంగళవారం వనపర్తిలోని ఓ ఫంక్షన్‌హాల్‌లో నిర్వహించిన ఉమ్మడి జిల్లా ఆర్ఎంపీ, పీఎంపీల సర్వసభ్య సమావేశానికి పలువురు రాష్ట్ర, జిల్లా నాయకులతో కలిసి రాష్ట్ర అధ్యక్షుడు హాజరై మాట్లాడారు. 2009 ఏడాదిలోనే ఆర్ఎంపీ, పీఎంపీలకు శిక్షణ అందించి అనుమతి ఇచ్చిందని, అలాగే 2015లో తెలంగాణ ప్రభుత్వం ప్రత్యేక శిక్షణ ఇచ్చి ప్రాథమిక ఆరోగ్య సేవలపై అవగాహన కల్పించినా నేడు ఫేక్ కాక్స్ పేరిట, టీజీ ఎన్ఎంసీ, ఐఎంఏలు దాడులు చేయడం అప్రజాస్వామికమన్నారు. గ్రామాల ప్రజలతో మమేకమై వారికి 24 గంటలు అందుబాటులో ఉంటూ వైద్య సేవలందిస్తున్న వారిని వేధించడం ఎంత వరకు సమంజసమన్నారు. దీని పై రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి దాడులను నిలిపివేసేలా చర్యలు తీసుకోవాలని, లేకపోతే రాష్ట్రంలోని ఆర్ఎంపీ, పీఎంపీలు ఏకమై ఆందోళనలు చేపడుతామన్నారు. కార్యక్రమంలోరాష్ట్ర ప్రధానకార్యదర్శి బాలరాజు, కోశాధికారి గఫార్, ఉమ్మడి జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు పుట్టకృష్ణ, శ్రావణ్, రామకృష్ణ, ఆశన్న, నర్సింహ, విజయ్, స్వామినాయుడు, కృపాకర్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, జిల్లా అధ్యక్షుడు ఆనంద్, కార్యదర్శి చిన్నదానేలు తదితరులు పాల్గొన్నారు.

ప్రమాదవశాత్తు వ్యక్తి మృతి

కావలి రాములు (ఫైల్)

పెద్దమందడి, జూలై 9 : ప్రమాదవశాత్తు కాలుజారి చెరువు అలుగు దిమ్మెకు తగలడంతో వ్యక్తి మృతిచెందిన ఘటన మండలంలోని వెల్టూరు గ్రామంలో చోటు చేసుకున్నది. స్థానికుల కథనం ప్రకారం మండలంలోని వెల్టూరు గ్రామ చెరువుకట్టపై మెజర్మెంట్ కొలతలు తీస్తున్న కావలి రాములు ప్రమాదవశాత్తు జారిపడి అలుగు కాంక్రీట్‌కు ది మ్మెకు తగిలి బలమైన గాయమైంది. అదే సమయంలో అతనికి ఫిట్స్ రావడంతో వెంటనే డిపార్ట్‌మెంట్ సిబ్బంది కొత్తకోట దవాఖానకు తరలిస్తున్న సమయంలో మార్గమధ్యలోనే మృతిచెందినట్లు చెప్పారు. కావలి రాములు మృతిచెందడంతో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. మృతుడికి భార్య, ఇద్దరు కూతుర్లు ఉన్నారు. ఒక కూతురికి వివాహం కాగా రెండో కూతురు 9వ తరగతి చదువుతుందని స్థానికులు తెలిపారు. మృతి విషయమై ఎస్సై శివకుమార్‌ను వివరణ కోరగా చెరువుకట్టపై నుంచి పడడంతో అలుగు దిమ్మెకు తగిలి రాములు మృతిచెందిన ఘటన తెలిసిందని, తమకు ఎలాంటి ఫిర్యాదు అందలేదని చెప్పారు.

భవనంపై నుంచి పడి వ్యక్తి మృతి

ఉప్పరి కర్రెన్న (ఫైల్)

అమరచింత, జూలై 9 : నూతనంగా నిర్మిస్తున్న భవనంపై నుంచి కిందపడి వ్యక్తి మృతి చెందిన ఘటన మంగళవారం పట్టణంలోని జగన్‌వాడలో చోటు చేసుకున్నది. బాధితుల కథనం ప్రకారం తాటికొండ రమేశ్ నూతనం గా భవన నిర్మాణం చేపట్టగా అందులో మాలమర్కమ్మ ఇంటి దేవత పూజ కార్యక్రమం నిర్వహించారు. ఈక్రమంలో ఉప్పరి కర్రెన్న (60) భోజనం చేస్తూ ప్రమాదవశాత్తు భవనం పైనుంచి కిందకు పడిపోయాడు. గమనించిన స్థానికులు వెంటనే అతడిని ఆత్మకూర్ ప్రభుత్వ దవాఖానకు తరలిస్తుండగా మార్గమధ్యలో మృతి చెందినట్లుగా తెలిపారు. మృతుడికి భార్యతోపాటు ఇద్దరు కుమారులు, కూతురు ఉన్నారు.

స్కూల్ వ్యాన్, బైక్ ఢీ: వ్యక్తికి గాయాలు

గోపాల్‌పేట, జూలై 9 : స్కూల్ వ్యాన్ బైక్‌ను ఢీ కొన్న ప్రమాదంలో బైక్‌పై వెళ్తున్న వ్యక్తి గాయపడిన ఘటన మండలంలోని బుద్దారం– చిట్యాల మధ్య చోటు చేసుకున్నది. ఎస్సై హరిప్రసాద్ కథనం మేరకు.. మండలంలోని ధర్మతండాకు చెందిన ముడావత్ నార్యానాయక్ పెద్దమందడి మండలం జంగమాయపల్లి విద్యుత్ సబ్‌స్టేషన్‌లో ఆపరేటర్‌గా పని చేస్తున్నాడు. మంగళవారం విధులు ముగించుకొని బైక్‌పై తండాకు వస్తుండగా, వెనుక నుంచి వస్తున్న ఢిల్లీ పబ్లిక్ స్కూల్ ఓమినీ వ్యాను బైక్‌ను ఢీకొట్టింది. దీంతో బైక్‌పై వెళ్తున్న నార్యానాయక్ కిందపడి తలకు బలమైన గాయాలయ్యాయి. బాధితుడి ఫిర్యాదు మేరకు డ్రైవర్ గంధం గణేశ్‌పై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

ప్రేమ పేరుతో మోసం చేసిన యువకుడిపై కేసు నమోదు

అమరచింత, జూలై 9 : రెండేండ్లుగా ప్రేమ పేరుతో అమ్మాయిని తన వెంట తిప్పుకొని తీరా పెండ్లి చేసుకోవాలని కోరితే తన తల్లి అభ్యంతరం చెబుతుందని మోసం చేసిన యువకుడిపై యువతి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామని ఎస్సై సురేశ్ తెలిపారు. మంగళవారం పోలీస్ స్టేషన్‌లో విలేకరులతో మాట్లాడుతూ మండలంలోని ఓ గ్రామానికి చెందిన యువతి, పెద్దమందడి గ్రామానికి చెందిన సంతోష్ ఇద్దరు ప్రేమించుకున్నారు. ఈ క్రమంలో తనను పెండ్లి చేసుకోవాలని యువతి కోరగా మన ఇద్దరి కులాలు వేరు కావడంతో తన తల్లి ఒప్పుకోవడం లేదని సంతోష్ చెబుతున్నాడని ఫిర్యాదు చేసింది. దీంతో విచారణ చేసిన పోలీసులు సంతోష్, తల్లి జానకిపై కేసు నమోదు చేసినట్లుగా ఎస్సై తెలిపారు.

నష్టపరిహారం అందించాలి

అయిజ, జూలై 9 : ఎస్సీ, ఎస్టీ కేసులకు సంబంధించిన బాధితులకు ప్రభుత్వం ద్వారా అందాల్సిన నష్ట పరిహారం కొన్నినెలలుగా అందడంలేదని, బాధితులకు నష్టపరిహారం అందించి ఆదుకోవాలని డీఎస్పీ సత్యనారాయణను దళిత సంఘాల నాయకులు కోరారు. మంగళవారం డీఎస్పీ కార్యాలయంలో డీఎస్పీ సత్యనారాయణను కలిసి వినతి పత్రం అందజేశారు. ఎస్సీ, ఎస్టీల కేసులను త్వరితగతిన విచారణ చేసి దోషులకు శిక్ష పడేలా చూడాలని కోరారు. కార్యక్రమంలో శ్రీనివాసులు, అశోక్, ఆంజనేయు లు, ఇమ్మానియేల్, యుగంధర్, కృష్ణ, వేణు పాల్గొన్నారు.

ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షుడిగా బాలీశ్వర్

ఆత్మకూరు, జూలై 9: ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షుడిగా ఆత్మకూరు పట్టణానికి చెందిన కౌకుంట్ల బాలీశ్వర్ ఎన్నికయ్యారు. స్థానికంగా ఏర్పాటుచేసుకున్న ఆ సంఘం సర్వ సభ్య సమావేశంలో బాలీశ్వర్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. బాలేశ్వర్ జిల్లా అధ్యక్షుడిగా ఎన్నిక కావడంతో మండల ఆర్యవైశ్య సంఘం, ఆవోపా, వాసవీక్లబ్ సంఘాల ప్రతినిధులు ఆయనను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో రమేశ్‌శెట్టి, నర్సింహయ్యశెట్టి, వేణుగోపాల్‌శెట్టి, విజయకుమార్‌శెట్టి, గోపాల్‌శెట్టి, నవీన్‌కుమార్, రామకృష్ణ, నీలేశ్‌శెట్టి, రాము, ఉదయ్‌కుమార్‌శెట్టి, పవన్ పాల్గొన్నారు.

రక్తదానం చేసేందుకు ముందుకు రావాలి

రక్తదానం చేస్తున్న విద్యార్థులు

గద్వాలటౌన్, జూలై 9 : రక్తదానం చేసేందుకు విద్యార్థులు ముందుకు రావాలని పీజీ సెంటర్ ప్రిన్సిపాల్ వెంకటరెడ్డి సూచించారు. జిల్లా కేంద్రం సమీపంలో నదిఅగ్రహారం వద్ద ఉన్న పీజీ సెంటర్‌లో మంగళవారం రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రక్తదానం చేయడం ద్వారా మరొకరికి ప్రాణదానం చేసిన వారమవుతామని చెప్పారు. రక్తదానంపై తోటి విద్యార్థులకు అవగాహన కల్పించాల్సిన బాధ్యత విద్యార్థులపై ఉందన్నారు. కార్యక్రమంలో బ్లడ్ బ్యాంక్ పీఆర్‌వో రాకేశ్, టెక్నికల్ సూపర్‌వైజర్ రామకృష్ణ, అధ్యాపకులు శ్రీనివాసులు, మహేందర్, గణేశ్, నవీన్‌గౌడ్ పాల్గొన్నారు.

జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా..

- రాష్ట్ర కార్యదర్శి మధుగౌడ్

మాట్లాడుతున్న వర్కింగ్ జర్నలిస్ట్ సంఘం రాష్ట్ర కార్యదర్శి మధుగౌడ్

వనపర్తి టౌన్, జూలై 9 : జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి మధుగౌడ్ అన్నారు. నూతన రాష్ట్ర కార్యదర్శిగా ఎన్నికైన గుండ్రాతి మధుగౌడ్‌కు ఆత్మీయ అభినందన సభ జిల్లా వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ ఆధ్వర్యంలో మంగళవారం జిల్లా కేంద్రంలోని ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వనపర్తి జర్నలిస్టుల ప్లాట్ల విషయంపై ప్రత్యేకమైన దృష్టి కేంద్రీకరిస్తానని, వచ్చే విద్యా సంవత్సరానికి జర్నలిస్ట్‌ల పిల్లలకు ఉచిత విద్యను అందేలా జీవో రూపొందుతుందన్నారు. అనంతరం ఆయనను శాలువా, పూలమాలతో వివిధ జిల్లాల నుంచి వచ్చిన జర్నలిస్ట్‌ల సంఘం నాయకులు సన్మానించారు. కార్యక్రమంలో నాగర్‌కర్నూల్ జిల్లా ఇన్‌చార్జి శ్యాం, వనపర్తి జిల్లా కార్యదర్శి మాధవ్, రాష్ట్ర కమిటీ సభ్యులు రమేశ్, సీనియర్ పాత్రికేయులు ఊశన్న, ఎల్లాగౌడ్, పొర్ణారెడ్డి, ప్రశాంత్, రాజు, లక్ష్మణ్, మన్నెం, కాంగ్రెస్ పార్టీ మహిళా కన్వీనర్ ధనలక్ష్మి, వాల్మీకి సంఘం నాయకులు రాములు, సాహితీ కళావేదిక అధ్యక్షుడు పలుస శంకర్‌గౌడ్ ఉన్నారు.



ప్రధానోపాధ్యాయురాలు రేవతి, ఉపాధ్యాయురాలు లీలావతిని సన్మానిస్తున్న గ్రామస్తులు

ధరూరు, జూలై 9 : మండల కేంద్రంలోని హరిజన చెర్రి పాఠశాల అభివృద్ధికి కృషిచేసిన ప్రధానోపాధ్యాయురాలు రేవతి, ఉపాధ్యాయురాలు లీలావతిని గ్రామస్తులు, అమ్మ ఆదర్శ పాఠశాల గ్రూప్ సభ్యులు శాలువా, పూలమాలతో మంగళవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రధానోపాధ్యాయురాలు సొంత ఖర్చులతో ప్రహారిని నిర్మించి, పూల మొక్కలు పెంచి పాఠశాలను నందనవనంగా తీర్చిదిద్దారన్నారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు జ్యోత్స్న, కాంప్లెక్స్ హెడ్‌మాస్టర్ ప్రతాప రెడ్డి, ఉపాధ్యాయులు కిశోర్, యోగేందర్, గ్రామస్తులు శ్రీనివాసులు, అశోక్, రూతు, సరోజమ్మ, స్వప్న, గణేశ్, యేసు దర్శి బాలరాజు, కోశాధికారి గఫార్, ఉమ్మడి జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు పుట్టకృష్ణ, శ్రావణ్, రామకృష్ణ, ఆశన్న, నర్సింహ, విజయ్, స్వామినాయుడు, కృపాకర్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, జిల్లా అధ్యక్షుడు ఆనంద్, కార్యదర్శి చిన్నదానేలు తదితరులు పాల్గొన్నారు.

ప్రధానోపాధ్యాయురాలికి సన్మానం

దాసు, జాని, ఇజ్రాయేలు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులకు సన్మానం

గోపాల్‌పేట, జూలై 9 : మండలకేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల, ఏదుట్ల ఉన్నత పాఠశాలలో పనిచేసి బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులను మంగళవారం పాఠశాలల ఆవరణలో ఉపాధ్యాయులు, విద్యార్థులు శాలువా, పూలమాలతో సన్మానించారు. కార్యక్రమంలో ఎంఈవో శ్రీనివాస్ గౌడ్, హెచ్ఎంలు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మల్దకల్ మండలంలో..

మల్దకల్, జూలై 9 : మండలంలోని పాల్వాయి జిల్లా పరిషత్ పాఠశాలో పనిచేస్తూ ఇటీవల బదిలీ, పదోన్నతిపై వెళ్లిన ఉపాధ్యాయులు వెంకటేశ్, శ్రీకాంత్,నాగేశ్‌లను మంగళవారం పాఠశాల జీహెచ్ఎం నర్సింహస్వామి, ఇతర ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు. అనంతరం ఆదర్శ పాఠశాల చైర్మన్ గోవిందమ్మ, గ్రామ పెద్దలు ఉపాధ్యాయులను శాలువా, పూల మాలతో సన్మానించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఫాతిమా బేగం, ఉమాదేవి, వీణా కుమారి, నర్సింహారెడ్డి, వెంకటేశ్, విజయభాస్కర్‌రెడ్డి, విద్యార్థులు పాల్గొన్నారు.

బాల్యం బడిలో గడపడమే నిజమైన స్వేచ్ఛ

- సీడీపీవో హేమలత

అవగాహన కల్పిస్తున్న సీడీపీవో హేమలత

ధరూరు, జూలై 9 : బాల్యం బడిలో గడపడమే నిజమైన స్వేచ్ఛకు, బాలల హక్కులకు నిదర్శనమని సీడీపీవో హేమలత అన్నారు. మండలంలోని చిన్న చింతరేవుల గ్రామంలో బాలల పరిరక్షణ విభాగం ఆధ్వర్యంలో మంగళవారం సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సీడీపీవో మాట్లాడుతూ బాలల పరిరక్షణ విభాగం పిల్లలు పాఠశాలలో ఉండేలా బాధ్యత వహిస్తుందన్నారు. అనంతరం డీసీపీయూ కౌన్సిలర్ సురేశ్ మాట్లాడుతూ బాల్యం పిల్లల హక్కు అని, దాన్ని వారు స్వేచ్ఛాయుతంగా అనుభవించాలన్నారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్ అరుణ, స్కూల్ టీచర్ సరోజినిదేవి, అంగన్‌వాడీ టీచర్ వెంకటలక్ష్మి, సువర్ణమ్మ, ఆశవర్కర్ వరలక్ష్మి, గ్రామస్తులు పాల్గొన్నారు.

విద్యుత్ స్తంభం తొలగించాలి

వడ్డేపల్లి, జూలై 9 : మండలంలోని వెంకట్రామనగర్ ప్రభుత్వ పాఠశాల ఆవరణలో ప్రమాదకరంగా ఉన్న విద్యుత్ స్తంభాన్ని తొలగించాలని కోరుతూ గ్రామస్తులు విద్యుత్ ఏఈ సుబ్బారాయుడికి మంగళవారం వినతిపత్రం అందజేశారు. పాఠశాల ఆవరణలో ఉన్న స్తంభానికి సమీపంలో విద్యార్థులు కూర్చొని పాఠాలు చదువుతారని, వానకాలంలో ఎర్త్ వచ్చే ప్రమాదం ఉందని విద్యుత్ స్తంభాన్ని తొలగించి వేరే చోటా పాతించాలని హెచ్ఎం ఈశ్వరయ్య తెలిపారు.

ఐఐటీ విద్యార్థికి లాప్‌టాప్ బహూకరణ

గోపాల్‌పేట, జూలై 9 : రేవల్లి మండలంలోని బండరావిపాకుల గ్రామానికి చెందిన జలగం భద్రయ్య కుమారుడు సాయి రుషీత్ కాన్పూర్ ఐఐటీలో సీటు సాధించాడు. పేద కుటుంబానికి చెందిన సాయి రుషీత్‌కు మంగళవారం పెద్దమందడి మండలానికి చెందిన తూడి ఇన్‌ఫ్రా మేనేజింగ్ పార్ట్నర్ శ్రీనివాస్‌రెడ్డి లాప్ టాప్ బహూకరించారు.

బాడీ ఫ్రీజర్ వితరణ

ఉండవెల్లి, జూలై 9 : మండలం లోని మారమునగాల గ్రామానికి చెందిన నర్సన్‌గౌడ్ వారి తల్లిదండ్రులు వెంకటస్వామి గౌడ్, నాగేంద్రమ్మ జ్ఞాపకార్థం బాడీ ఫ్రీజర్‌ను పంచాయతీ కార్యాలయానికి వితరణ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మారమునగాల ప్రజలతోపాటుగా ఉండవెల్లి మండలంలోని అన్ని గ్రామాల ప్రజలు బాడీ ఫ్రీజర్‌ను ఫ్రీగా వినియోగించుకోవచ్చని తెలిపారు.

అప్రమత్తంగా ఉండాలి

పాన్‌గల్, జూలై 9 : పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకొని కీటకజనిత వ్యాధులైన మలేరియా, డెంగీ, చికెన్‌గున్యా, మెదడువాపు వ్యాధులపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పీహెచ్‌సీ డాక్టర్ హరినాథ్‌రెడ్డి, హెల్త్‌అసిస్టెంట్ రాంచందర్ అన్నారు. మండలంలోని దావాజీపల్లి గ్రామంలో ఇంటింటికీ తిరిగి వ్యాధులపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవడంతోపాటు వారానికి ఒకసారి పరిసరాల్లోని నీటి తొట్టెలు ఎప్పటికప్పుడు నీటి పారబోసి కొత్తనీటిని ఉంచాలని కోరారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది శ్రీలక్ష్మి పాల్గొన్నారు.

కార్మికులపై ఆగడాలను ఆపాలి

గద్వాల అర్బన్, జూలై 9 : గ్రామ పంచాయతీ కార్మికులపై రాజకీయ నాయకుల ఆగడాలను ఆపాలని, అందుకు అధికారులే బాధ్యత వహించాలని ఐఎఫ్‌టీయూ జిల్లా కోశాధికారి జమ్మిచేడు కార్తీక్ అన్నారు. జిల్లా పంచాయతీరాజ్ శాఖాధికారికి జిల్లాలోని పంచాయతీ కార్మికులతో కలిసి మంగళవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాజకీయ నాయకుల ఒత్తిడితో పంచాయతీ